www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం


సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం 23, జూలై 2024 పేజీలు : 4


## తెలంగాణలో విమానాశ్రయాల నిర్మాణాలు చేపట్టండి

**లోక్ సభ బడ్జెట్ సమావేశాల్లో కోరిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**



**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్)ఖమ్మం:** రాష్ట్రంలో నిర్వహణలో హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఒక్కటే ఉందని, మూడు కొత్తగా గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, మూడు బ్రౌన్ ఫీల్డ్ విమానాశ్రయాలు నిర్మించాల్సిన అవసరం ఉందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం కాగా.. ఎంపీ ఈ మేరకు మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం, మిగతా2 లో..

## 'పెద్దవాగు' నిర్వాసితులందరినీ

# ఆదుకుంటాం..

- ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ గృహాలు కట్టిస్తాం
- ఇసుక మేట వేసిన 400 ఎకరాల రైతులకు పరిహారమిస్తాం
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులకు నోటీసులిచ్చాం
- ప్రాజెక్ట్ మరమ్మతులకు తక్షణ సాయం రూ.8కోట్ల కేటాయింపు
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పెద్దవాగు ప్రాజెక్ట్ గండి పరిశీలన
- 51 మంది ముంపు నిర్వాసితుల ఇళ్లకు వెళ్లి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం





2లో..

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ నెల 18వ తేదీన వరద ఉప్పొంగి గుమ్మడపల్లి గ్రామం వద్ద పెద్దవాగు ప్రాజెక్టు గండి పడి కట్ట తెగిన ప్రాంతాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి ధ్వంసమైన ప్రాజెక్ట్ ప్రదేశంలో కలియతిరిగి చూసి ప్రాజెక్ట్ కు ఇంతటి గండి పడటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అధికారుల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కోయరంగాపురం, గుమ్మడవల్లి, కొత్తూరు గ్రామాల్లో 51 మంది వరద ముంపు నిర్వాసితుల ఇళ్లకు మంత్రి పొంగులేటి స్వయంగా వెళ్లి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన శివ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయా ప్రాంతాల్లో నిర్వాసితులను ఓదారుస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కోయరంగాపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడారు.

● ఖమ్మం/తల్లాడ జూలై 22 అశ్వారావుపేట/(అక్షరంన్యూస్)



# ఉగ్ర గోదావరి..

- భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక
- విలీన మండలాలకు నిలిచిపోయిన రాకపోకలు
- పునరావాస కేంద్రాలను సిద్ధం చేస్తున్న అధికారులు

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్షరం న్యూస్ :**రామయ్య ఇలాకలో గోదారమ్మ ఉగ్రరూపాన్ని చూపి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుంది. ఎగో రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదారి అనుబంధ ప్రాజెక్టులన్ని నిండి భారీగా వరద నీరుని విడుదల చేస్తున్నడతోపాటు ఒడిస్సా ఛత్తీస్గడ్ దండకారణ్యంలో గత వార రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి పొర్లి గోదావరిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో భద్రాచలం వద్ద గోదావరి మా ఉగ్రరూపాన్ని దాల్చి తన ప్రతాపాన్ని చూపిస్తుంది. గంట గంటకు పెరుగుతున్న గోదావరి ని చూసి లోతట్టు ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతుండగా మరొక రెండు రోజులపాటు గోదారి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని జల వనరుల శాఖ అధికారులు స్పష్టం చేస్తున్న నేపథ్యంలో ఏ క్షణం ఏ ఉప్పెనను ఎదురుకోవాల్సి వస్తుందోనని కంటిమీద కునుకు లేకుండా ఏజెన్సీ ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. భద్రాచలం పట్టణంలో సుభాష్ నగర్ చట్ట దిగువ రెడ్డి సత్రం కొత్త కాలనీ ప్రజలు గతంలో సులువిధుల వద్ద జరిగిన అధికారుల వైఫల్య ల ఫలితంగా జరిగిన నష్టాన్ని గుర్తు చేసుకుంటూ ఆందోళనకు గురవుతున్నారు.

### రెండవ ప్రమాద హెచ్చరిక జారీ...

గత నాలుగు రోజుల నుండి క్రమక్రమంగా పెరుగుతున్న గోదావరి ఆదివారం సాయంత్రానికే 43 అడుగులను చేరుకొని మొదటి ప్రమాద హెచ్చరికను సైతం దాటుకొని ప్రమాదకరంగా ప్రవహిస్తూ సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకే 48 అడుగులకు చేరుకోక జల వనరుల శాఖ అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను అధికారికంగా జారీచేసి గోదావరి పరిసర ప్రాంతాన్ని హై ఎలెక్ట్ ప్రకటించారు. రెండో ప్రమాద హెచ్చరికను దాటి ప్రమాదకరంగా ప్రవహిస్తున్న గోదావరి సోమవారం రాత్రి 7 గంటలకు 50 అడుగులకు మిగతా2 లో..

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించి

# ప్రజల్లో నమ్మకం పెంచాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించి, ప్రజల్లో నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటి, ఫార్మసీ, వార్డులు పరిశీలించారు. రోగుల సహాయకులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. రోజుకు సరాసరి పేషంట్ల వివరాలు, ఏ బాధలతో ఎక్కువగా వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల అందుబాటును అడిగి, ఫార్మసీ వద్ద గుంపులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మందుల స్టాక్ వివరాలు పరిశీలించారు. ఎన్ని రకాల వ్యాక్సిన్ లు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ యూనిట్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ప్రసవాలు చేస్తున్నది, మిగతా2 లో..



## పట్టుదలతో లక్ష్య సాధనకు

# కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



2లో..

# 'పెద్దవాగు' నిర్వాసితులందరినీ ఆదుకుంటాం..





(మొదటి పేజీ తరువాయి)

**ఆ వివరాలు ఇలా..**

- **ఎకరానికి రూ.10వేలు..**

నష్టం జరిగిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. 400 ఎకరాలు ఇసుక మేటతో పూడుకుపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఎకరాకు రూ. 10 వేల చొప్పున తొలగింపు కోసం ఇస్తామని ప్రకటించారు. పత్తి, వరి పంటలు నష్టపోయిన రైతులకు విత్తనాలు ఉచితంగా ఇస్తామని తెలిపారు. వరదల్లో కొట్టుకుపోయిన ఒక్కో గొర్రె యజమానికి రూ.3వేలు, ఆవులు, గేదెలకు సంబంధించి యజమానికి రూ. 20,000వేలను ప్రభుత్వం ఇవ్వనుందని తెలిపారు. వరద వల్ల నీట మునిగి ఇళ్లను కోల్పోయిన వారందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తామని మంత్రి అభయమిచ్చారు.

- **అధికారులకు నోటీసులిచ్చాం..**

ప్రాజెక్టు మూడు గేట్లతో 40 వేల క్యూసెక్కుల వరద విడుదల అవుతుందని, 70 వేల క్యూసెక్కులు వచ్చినప్పుడు అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రాజెక్ట్ గండి



పడిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. సరైన సమయానికి గేట్లు ఎత్తి ఉంటే ఇంతటి ముప్పు జరిగేది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులైన అధికారులకు ఇప్పటికే షోకాజు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ రోజు ఉదయం ముఖ్యమంత్రితో మాట్లాడి తక్షణ మరమ్మతుల కోసం రూ. 8 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు.

- **భూ కబ్జాలపై సర్వే చేయాలని కలెక్టర్ కు ఆదేశం..**

పెద్దవాగు ప్రాజెక్ట్ భూములను కొందరు కబ్జా చేశారని స్థానిక రైతులు ఆరోపించగా మంత్రిపొంగులేటి వెంటనే స్పందించారు. వర్షాలు తగ్గాక పూర్తిస్థాయిలో సర్వే చేయించాలని కలెక్టర్ ను ఆదేశించారు.

- **ఆంధ్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పొంగులేటి..**

41 మంది రైతు కూలీలను రక్షించేందుకు వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో మాట్లాడామని, హెలికాప్టర్ సహాయంతో వారిని కాపాడారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ సర్కారుకు తెలంగాణ ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఉగ్ర గోదావరి

(మొదటి పేజీ తరువాయి)

చేరుకోగా ఏజెన్సీలోని అనేక ఆదివాసి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి జనజీవనం స్తంభించిపోతుంది. గోదావరి మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పట్టణంలో లోతట్టు ప్రాంత ప్రజలను తరలించేందుకు రెవెన్యూ అధికారులు పునరావాస కేంద్రాలను సిద్ధం చేశారు పట్టణంలోని నన్నపనేని మోహన్ హై స్కూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గిరిజన ఆశ్రమ పాఠశాల తో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయగా పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఐటీడీఏ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి హెల్ప్ డెస్క్ ని ప్రజలకు అందుబాటులో ఉంచారు. మరోపక్క గోదారి ప్రవాహాన్ని తిలకించేందుకు సందర్శకులను కరకట్ట పరిసర ప్రాంతానికి రాకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు అనుమతి లేకుండా వీడియోలు గాని సెల్ఫీ ఫోటోలు గాని గోదారి ప్రవాహం వద్ద దిగే ప్రయత్నం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని పోలీస్ శాఖ వారు ఉత్తర్వులు జారీ చేశారు.

**విలీనం మండలాలకు నిలిచిపోయిన రాకపోకలు...**

భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక దాటి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్న నేపథ్యంలో పూర్వపు భద్రాచలం డివిజన్ లోని మండలాలైన కూనవరం విఆర్ పురం చింతూరు ఎట్టపాక మండలాలకు భద్రాచలం నుండి రాకపోకలు నిలిచిపోయాయి. రాయనపేట వెంక రెడ్డి పేట నెల్లిపాక మురుమూరు వద్ద జాతీయ రహదారిపై గోదారి నీరు వచ్చి చేరటంతో భద్రాచలం కూనవరం విఆర్ పురం చిత్తూరుకు వెళ్లే ఆర్టీసీ బస్సులను ప్రైవేటు వాహనాలను అధికారులు నిలిపివేశారు. ఇప్పటికే విఆర్ పురంలో అనేక గ్రామాలు జలదిబ్బందులు చిక్కుకోగా ప్రజలను పునరావాస కేంద్రాలకు అధికారులు తరలించారు కూనవరం చింతూరు మండలాలలో సైతం ఆదివారం అర్ధరాత్రి వరద పెరిగిన నేపథ్యంలో రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష అధికారులను అప్రమత్తం చేసి అర్ధరాత్రి ప్రజల పురావస కేంద్రాలకు తరలించారు. కూనవరం మండలంలో అనేక ఏజెన్సీ గ్రామాలలో రెవిన్యూ అధికారులు ముంపు బాధితులను నాటు పొడవలలోనే పునావాస కేంద్రాలకు తరలించగా చింతూరు మండలంలో సైతం ఇటు శబరి పోటు గోదావరి ఉగ్రరూపానికి అనేక గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయినయ్. పోలవరం బ్యాక్ వాటర్ తో విలీనం మండలాలకు గంట గంటకు ముంపు పెరుగుతుండడంతో అధికారులు అప్రమత్తమై ప్రజలను పురావస కేంద్రాలకు తరలిస్తున్నారు

## తెలంగాణలో విమానాశ్రయాల నిర్మాణాలు చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి)




జక్రాన్ పల్లి నిజామాబాద్ జిల్లా, మహబూబాబాద్ జిల్లాల్లో నిర్మించాల్సి ఉందని తెలిపారు. గ్రౌన్ ఫీల్డ్ కు సంబంధించి మామునూరు- వరంగల్ అర్బన్ జిల్లా, బాసత్ నగర్ పెద్దపల్లి జిల్లా, ఆదిలాబాద్ జిల్లాలో వినియోగంలోకి తేవాలని కోరారు. హైదరాబాద్ నుంచి ఎక్కువ దూరంలో ఉన్న జిల్లాల కోసం కొత్త ఎయిర్ పోర్టులు నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని గుర్తు చేశారు. ఎయిర్ పోర్టు అథారిటీ గతంలోనే భూ పటిష్టత, సాంకేతిక, ఇతర సర్వేలన్నీ పూర్తి చేసి.. ఆమోదం తెలిపిందని ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు స్పందించి వీలైనంత త్వరలో తెలంగాణలో ఎయిర్పోర్టుల నిర్మాణం చేపట్టాలని, కనీసం రెండు వరకు పూర్తి చేయాలని ఈ సందర్భం గా ఎంపీ రఘురాంరెడ్డి కోరారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించి

# ప్రజల్లో నమ్మకం పెంచాలి





(మొదటి పేజీ తరువాయి)

ఇడిడి రిజిష్టర్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాల గురించి అవగాహన కల్పించాలని, గర్భిణులకు ముందస్తుగా సాధారణ ప్రసవాలకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన చేయాలని ఆయన అన్నారు. వైద్యాధికారులు రోగులు, రోగుల సహాయకులతో ఆసుపత్రి సేవల గురించి వివరించి, వారికి నమ్మకం కల్గించాలన్నారు. ఆసుపత్రిలో సమస్యలు, కావాల్సిన సౌకర్యాల గురించి నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి పేదవారు ఎక్కువగా వస్తారని, వైద్యులు అందుబాటులో ఉంటూ, వారికి మెరుగైన సేవలు అందించి, వారిని ఆదుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్, ఆర్ఎంఒ లు డా. బి. రాంబాబు, డా. రాథోడ్ వినాయక్, డా. అమర్ సింగ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పట్టుదలతో లక్ష్య సాధనకు కృషి చేయాలి

**ఖమ్మం/ తల్లాడ జూలై 22 (అక్షరంన్యూస్) :** లక్ష్య సాధనకు ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్ తెలంగాణ వెనుకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కేంద్రంలో గ్రూప్-1 ఉద్యోగార్థులకు చేపట్టిన ఉచిత శిక్షణా తరగతులు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు అనుసరించాల్సిన వ్యూహాన్ని గురించి కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్ ను అనుసరించాలని ఆయన అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆయన అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేసుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనికావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. చదువుతో పాటు అరగంట ఆటలు, వ్యాయామానికి ఖచ్చితంగా కేటాయించాలన్నారు. మానసికంగా దృఢంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. లక్ష్య సాధనకు వనరులు ఎప్పుడు అడ్డంకి కాదని ఆయన తెలిపారు. వనరులు సృష్టించుకోవాలని, అవకాశాలు విజయానికి మెట్లుగా మలచుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ ఉద్యోగార్థుల సందేహాలు నివృత్తి చేశారు.

ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం/ తల్లాడ జూలై 22 (అక్షరంన్యూస్):** ముదిగొండ మండలం వెంకటాపురం వద్ద మాదాపురం కు చెందిన మాజీ ఎంపిటిసి దంపతులు ఇంటికి వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో గాయాలు... నేలకొండపల్లి పర్యటనకు వెళ్తున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాన్వాయ్ ఆపి క్షతగాత్రులను ప్రమర్శించి ఖమ్మం కిమ్స్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించాలని తెలిపి మానవత్వం చాటుకున్న మంత్రి శ్రీనివాసరెడ్డి.

## కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రమేష్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) జులై 22 :** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావును సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి, ముందస్తు జన్మదిన శుభాకాంక్షలను బిఆర్ఎస్ రఘునాథపల్లి మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ తెలిపారు, సందర్భంగా వారాల రమేష్ మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, పార్టీ బలోపేతం కోసం కలిసికట్టుగా పనిచేయాలని కేటీఆర్ కోరినట్లు తెలిపారు

## గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి



**ములుగు/నూగూరు వెంకటాపురం/జూలై 22/ అక్షరం న్యూస్:** షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు అమలుకు నోచుకోక పోవడం వల్ల గిరిజనుల సమస్యలు పరిష్కారం కావడం లేదని పరిష్కరించే దిశగా చర్యలు తీసు కోవాలని కోరుతూ ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి సోమవారం పంచాయతీ రాజ్,స్త్రీ,శిశు,సంక్షేమ శాఖ మంత్రి( సీతక్క)కు వినతి పత్రాన్ని సమర్పించారు.పోడు రైతులను అటవీ శాఖ అధికారుల వేధిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.రామచంద్రాపురం ఆది వాసీల స్వాధీనంలోని భూమిని రెవిన్యూ అధికా రులు ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి అటవీ శాఖకి అక్రమంగా అప్పగించారని తెలిపారు. ఆదివాసీల సాగులో ఉన్న పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని అన్నారు.పాలెంవాగు ప్రాజెక్ట్ కాలువలకు మరమత్తులు చేయించి బర్లగూడెం రైతులకు తక్షణమే సాగు నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు హన్మకొండలో నివాసం ఉంటూ ఇక్కడ జీతాలు తీసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు.పెసా చట్టం ప్రకారం గిరిజనులే ఇసుక క్వారీలో ఉపాధి పొందాలని అన్నారు.కొందరు గిరిజనేతరులు ఇసుక ర్యాంపుల్లో గొడవలు సృష్టిస్తూ..గిరిజనుల ఉపాధిని కాజేయడానికి చూస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఇసుక క్వారీల్లో పని చేసే గిరిజనులకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.సిఎం గిరి వికాస్ పథకం ద్వారా వేసిన వ్యవసాయ బోర్లకు వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రామచద్రాపురం,చిరుతపల్లి, సూరవీడు,కొండాపురం గ్రామాలకు చెందిన ఆదివాసీలు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన..





**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

**ఖమ్మం/ తల్లాడ జూలై 22 (అక్షరంన్యూస్) నేలకొండపల్లి :** నేలకొండపల్లి మండలంలో సోమవారం పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపనలు చేశారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో రూ. 15.00 లక్షల అంచనా వ్యయంతో 3 సైడ్ కాల్వల నిర్మాణ, బోదులబండ గ్రామంలో భైరవునిపల్లి క్రాస్ రోడ్ నుండి పైనంపల్లి, బోదులబండ మీదుగా కోయగూడెం వరకు రూ. 790.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారుల అభివృద్ధి, రూ. 10.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బోదులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రహరీ గోడ నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... పనులను చేపట్టి, అగ్రిమెంట్ ప్రకారం సమయంలోగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులు రోజువారి పనుల పర్యవేక్షణ చేయాలన్నారు. రహదారి పనుల్లో గృహాలు ఉన్న చోట డ్రైన్ల పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో గణేష్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. మాలతి, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నేలకొండపల్లి తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ సంఖ్యలో మార్కెట్ హమాలీలు సిఐటియులో చేరిక



**ఖమ్మం/ తల్లాడ జూలై 22 (అక్షరంన్యూస్):** ఖమ్మం బైపాస్ రోడ్ పెద్ద కూరగాయల మార్కెట్ లోని హమాలీలు పెద్ద సంఖ్యలో ప్రముఖ ట్రేడ్ యూనియన్ సిఐటియు సంఘంలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా మంచికంటి పంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో సిఐటియు రాష్ట్ర నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్ లు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో వందల సంఖ్యలో సిఐటియు సిఐటియు కు అనుబంధంగా వందల సంఖ్యలో రంగాలు వారిగా వివిధ సంఘాలు వున్నాయని, ప్రతి సందర్భంలోనూ కార్మికుల ప్రయోజనాలే పరమావధిగా భావించి నిజాయితీగా కార్మికుల పట్ల చిత్తశుద్ధితో పోరాటాలు నిర్వహించేది కేవలం సిఐటియు సంఘం మాత్రమే అని సృష్టం చేశారు. ఖమ్మం బైపాస్ కూరగాయల మార్కెట్ లో వారు పడుతున్న కష్టాలకు అనుగుణంగా సరియైన వేతనం హమాలీలకు వచ్చే విధంగా తగిన పోరాటం చేస్తామని తెలిపారు. దేశంలోని ప్రతి కార్మికుడు కు నెలకు కనీస వేతనం 25 వేలు వచ్చే విధంగా రాబోయే కాలంలో కార్మిక సంఘాలను కలుపుకుని పోరాటాలు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వంలో సగటు కార్మికుడు కష్టాలు పడుతున్నాడు అని, వారు ఇబ్బందులు తొలగి పోవాలంటే బిజెపి విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు. ఈ సందర్భంగా మార్కెట్ నాయకుడు బీరప్ప ఆధ్వర్యంలో హామాలీలు సిఐటియు లో జాయిన్ అయ్యారు కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు టి విష్ణు , నాయకులు వై విక్రమ్, భుక్యా శ్రీనివాసరావు రావు, బండారు యాకయ్య, డి తిరుపతి రావు, ఎస్ కె మీరా సాహిబ్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన క్రీడాకారునికి ఆర్థిక సాయం..






**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 22 /అక్షరం న్యూస్ :**
ములుగు జిల్లా వాజేడు మండలం ఇప్పగూడెం కు చెందిన మోడెం వంశీ 8 సంవత్సరాల క్రితం అనగా 2016లో దినసరి కూలీ స్థాయి నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కోచింగ్ మరియు సహాయ సహకారాలతో ఇప్పుడు అంతర్జాతీయ పోటీలకు భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదిగిన నేపథ్యంలో క్రీడాకారునికి అంతర్జాతీయ స్థాయిలో జూనియర్ పవర్ లిఫ్టింగ్ విభాగంలో పోటీలో పాల్గొనుటకు గాను ఆర్థిక సాయం మరియు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో, ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ జమాల్ ఖాన్ 10,000 పదివేల రూపాయల ఆర్థిక సాయం, మరియు భద్రాచలం మిమ్స్ డాక్టర్స్, డాక్టర్ భవిశెట్టి శ్రీకర్ ( రేడియాలజిస్ట్) 20,000 ఇరవైవేల రూపాయల ఆర్థిక సాయం, డాక్టర్ రోశయ్య ( రేడియాలజిస్ట్) 5 వేల రూపాయల ఆర్థిక సాయం, భద్రాచలం వాసి భోగాల వీరారెడ్డి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది.ప్రభుత్వం ద్వారా అనగా ఐటీడీఏ పి ఓ ద్వారా లక్ష రూపాయలు సాయం అందితే, భద్రాచలం లోని డాక్టర్స్ ఏ మిగతా లక్ష రూపాయలు సహాయం అందించినట్టు అయ్యింది. గిరిజన క్రీడాకారుడికి సహాయం అందించిన డాక్టర్లు అందరికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ , కోశాధికారి మహంతి కృష్ణాజి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# వరద ప్రాంత అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి



**- ముంపు ప్రాంతాలలో పర్యటించిన మంత్రి పొంగులేటి**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 22/ అక్షరం న్యూస్ :** భద్రాచలం వద్ద గోదావరి 55 అడుగులకు వచ్చే అవకాశం ఉన్నందున ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించడానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ రేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గోదావరి వరదల సమయంలో తీసుకోవలసిన తగు జాగ్రత్తలపై భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఏ ఎస్ పి అంకిత్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం అనేది చెప్పి రాదని నిరంతరంగా వర్షాలు కురవడం వల్ల గోదావరికి పైన ఉన్నటువంటి నదుల నుంచి వరద ప్రభావం పెరిగిందని, ప్రవాహానికి తగినట్లుగా ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సన్నద్ధతో ఉన్నట్లు ఆయన అన్నారు. అధికార యంత్రాంగం 24 గంటలు నిరంతర సేవలో నిమగ్నమై ఉన్నట్లు ఆయన వివరించారు. ప్రజల సంరక్షణ బాధ్యత, నిబద్ధత ప్రభుత్వంపై ఉందని ఆ ప్రకారమే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని విస్తా కాంప్లెక్స్ వద్ద స్లూయిస్ మరమ్మత్తులు నిర్వహించి మోటార్లు ఏర్పాటు ద్వారా ఎప్పటికప్పుడు మురుగునీరు తొలగిస్తున్నామని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించడానికి మహిళా సమాఖ్య సభ్యుల ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, అలాగే వరద ముంపునకు గురి అయ్యే గ్రామాలకు వైద్యం సౌకర్యం పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అత్యవసర మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టామని, అన్ని గ్రామాలలో సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నామని విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూస్తున్నామని ఆయన అన్నారు. వరద ప్రభావిత సమస్య ఆత్మక ముంపు గ్రామాలు 111 ఉన్నాయని, ఆ గ్రామాలను ఏడు సెక్టార్లుగా విభజించి ప్రతి సెక్టార్లో మొబైల్ బృందాలు పర్యవేక్షణ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. పునరావాస కేంద్రాలలో ఉండే ప్రజలకు ఆరోగ్యంతో పాటు పౌష్టికరమైన ఆహారం, మంచినీరు, మరియు శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పునరావాస కేంద్రానికి ప్రజలను తరలించడానికి ప్రత్యేక రవాణా సౌకర్యాలు కల్పించామని, వరద బాధితుల నుండి ఏమైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులను సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. సమస్యాత్మక గ్రామాలలో మురుగునీరు నిలువ ఉన్నచోట క్లోరినేషన్ మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, అలాగే దోమలు ప్రబలకుండ వైద్య శాఖ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పునరావాస కేంద్రాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని, గర్భిణీ స్త్రీలను దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థుల చదువు పాడు కాకుండా టీచర్లు ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీఈవోకు ఆదేశించారు. శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ముంపునకు గురి అయ్యే గ్రామాలలోని ప్రజలకు పునరావాస కేంద్రంలాలలో అందించే ఆహారాన్ని తప్పనిసరిగా జిల్లా కలెక్టర్, పిఓ, ఎస్పి, ఇతర శాఖల అధికారులు తనిఖీ చేస్తూ ఉండాలని అన్నారు. వరద తాకిడికి రోడ్లపై వరద నీరు ప్రవహిస్తే ప్రజలు దాటకుండా చూడాలని అక్కడ తప్పనిసరిగా పోలీస్ సిబ్బంది 24 గంటలు కాపలా కాయాలని, ప్రజలు ఎవరిని రోడ్డు దాటకుండా చూడాలని అన్నారు. పునరావాస కేంద్రాలలో క్రిమి కీటకాలు విషపూరితమైన పాములు సంచరిస్తూ ఉంటాయని ఎవరికి ప్రాణహాని కలగకుండా చూడాలని అలాగే గ్రామాలలోని పశువులకు కూడా ప్రాణహాని కలగకుండా చూసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. వరదలు తగ్గుముఖం పట్టి వాతావరణం ప్రశాంతత చేకూరే వరకు అనగా సెప్టెంబర్ మొదటి వారం వరకు అధికారులు కానీ సిబ్బంది కానీ ఎవరు సెలవులు పెట్టకూడదని అందరూ స్థానికంగా ఉండి వారికి అప్పగించిన పనులను బాధ్యతగా చేయాలని ఆయన అన్నారు. అంతకుముందు కొత్తగా నిర్మించే కరకట్ట ప్రదేశాన్ని అనంతరం గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. గోదావరి వరద ప్రవాహం ఎక్కువ వస్తున్నందున కూనవరం నుండి వచ్చే వాహనాలను ప్రజలను భద్రాచలం రాకుండా చూడాలని ఏఎస్పీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, ఇరిగేషన్ సిఇ వెంకటేశ్వర్లు, ఈ ఈ రాంప్రసాద్ ,మరియు సి డబ్ల్యూ సి అధికారులు వివిధ శాఖల జిల్లా అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగించాలి

**- మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రంగారెడ్డి**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 22/ అక్షరం న్యూస్ :** రాయల చంద్రశేఖర్ 50 ఏళ్లు పాటు భారత విప్లవోద్యమంలో ప్రజల కోసం ముఖ్యంగా రైతులు ఆదివాసీలు ఇతర పేదల కోసం అనేక త్యాగం చేశారని, ఈ క్రమంలో ఆయన నమ్మిన సిద్ధాంతం పాటుపడ్డారు . సోషలిజం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె. రంగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక భద్రాచలం పార్టీ కార్యాలయంలో ఆకాల మృతి చెందిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, ఎక్స్ ఆఫీషియో మెంబర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ చిత్ర పటానికి పుష్పగుచ్చాలుంచి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కె.రంగారెడ్డి, కల్పన. మాట్లాడుతూ. అమరుడు రాయల చంద్రశేఖర్ బాల్యం నుండే ఆయన పెదనాన్న రాయల వెంకట నారాయణ, సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ బాటలో నడిచాడని, ఆనాటి నుండి నేటి వరకు 50 ఏళ్ల పాటు విప్లవోద్యమంలో కొనసాగరని తెలిపారు. 1972లో ఖమ్మంలో ఎస్సార్ అండ్ బీజేఎస్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి, పి డి ఎస్ యు లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని వారు తెలిపారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దలాలలో పనిచేస్తూ పోడు భూముల కోసం పోరాటాలు చేశాడని వారు అన్నారు. పార్టీ ఇచ్చిన బాధ్యతల ప్రకారం ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి గుంటూరు, హైదరాబాద్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించాడని వారు తెలిపారు. ఎన్నో ఎన్కౌంటర్లో నుండి తప్పించుకున్నాడని, ఎల్లన్న ఎన్కౌంటర్ సందర్భంగా కూడా ప్రజలకి ధైర్యం చెప్పి నిలబెట్టాడని, ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు. కాచనపల్లి, ముస్సి ఎన్కౌంటర్లో ఐదుగురు అమరులు చనిపోయినప్పుడు ప్రజలను నిలబెట్టరని వారు చెప్పారు. చంద్రశేఖర్ అన్న నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు మునిగాల శివ ప్రశాంత్, కుమారి, కొట్టక్క , మహేశ్వరి . తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**- చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 22/ అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి అన్నారు. సోమవారం వన మహోత్సవంలో భాగంగా 14 వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భావి తరాలను దృష్టిలో ఉంచుకొని సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. భవిష్యత్తు తరాలు పర్యావరణ ఇబ్బందులు పడకూడదంటే తప్పకుండా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొనారు.

## రైతు బీమా ఆగస్టు 5 వరకు దరఖాస్తులు చేసుకోవాలి



**మెదక్, బ్యూరో, హత్నూర,జులై,22( అక్షరం న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని జోగిపేట డివిజన్ పరిధిలోని హత్నూర ఆందోల్ పుల్కల్ వివిధ మండలాలలో రైతులు రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎ డీ ఏ అరుణ మాట్లాడుతూ రైతులు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు జూన్ 28 వరకు పట్టా పాస్ బుక్ లు పొందిన రైతుల తోపాటు గతంలో ఎవరైనా రైతు దరఖాస్తు చేసుకోకపోతే ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాలని రైతు బీమా కు రైతు యొక్క పుట్టిన తేదీ 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 వరకు ఉండాలని దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు ఫారం పట్టా పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ జిరాక్స్ నామిని ఆధార్ జిరాక్స్ తీసుకొని మండల వ్యవసాయ విస్తరణ అధికారు లు ఏ ఈ ఓ లకు వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలి ఆగస్టు 5 వరకు అవకాశం ఉంది ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారు మళ్ళీ దరఖాస్తు చేసుకునే అవసరం లేదు అని ఏడిఏ అరుణ తెలిపారు.

## ప్రభుత్వ భూమిని ప్రజల వినియోగానికి కేటాయించాలి

**- కార్పొరేటర్ సాగర్‌గౌడ్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 22/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 20 వ డివిజన్‌లో ప్రభుత్వ భూమిని ప్రజల వినియోగానికి కేటాయించాలని కార్పొరేటర్ సాయి సాగర్ గౌడ్ గండిపేట్ మండల తహశీల్దార్‌ను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లోని డివిజన్ 20లోని ప్రభుత్వ భూమిని కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్ నిర్మించేందుకు పబ్లిక్ వినియోగానికి కేటాయించాలని అన్నారు. ఆసుపత్రి, మహిళా భవన్, అంగన్‌వాడీ కేంద్రం, మహిళా సాధికారత కేంద్రంపై అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు గండిపేట్ మండల తహశీల్దార్ పై ప్రతిపాదనను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.